RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 25 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

*Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam*

**విలేకరులు కావలెను**


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం

# ఫిక్స్?






### ఏపీ, తెలంగాణ నేతలకు జాక్‌పాట్..!

### 20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..

- కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి చేరుకుంటున్న వేళ..
- అటు కేబినెట్ ప్రక్షాళన, ఇటు దేశవ్యాప్తంగా భారీ ఉత్సవాలకు బీజేపీ అధిష్ఠానం పక్కా ప్లాన్ రెడీ
- ముఖ్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీనియర్లకు, అలాగే ఏపీ, బీహార్‌లోని మిత్రపక్షాలకు ఈ పునర్వ్యవస్థీకరణలో సముచిత స్థానం దక్కబోతున్నట్లు సమాచారం.
- ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు
- పభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు
- కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని..



2

*ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.*



### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి




ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్

### రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

## హ్యామ్ రోడ్లకు

# గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రవ్యాప్తంగా భారీ రహదారి విస్తరణకు మంత్రివర్గం శ్రీకారం
- హ్యామ్ రోడ్లకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రవ్యాప్తంగా భారీ రహదారి విస్తరణకు శ్రీకారం
- రూ.13 వేల కోట్లతో భారీ ప్రాజెక్టు
- గ్రామీణ రహదారులకూ ప్రాధాన్యం
- జూన్ 2న శంకుస్థాపన



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న హ్యామ్ (హైబ్రిడ్ అన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 441 రహదారులను 34 ప్యాకేజీల్లో అభివృద్ధి చేయనున్నారు. సుమారు రూ.13,006.27 కోట్ల వ్యయంతో 6,092.37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంలో ఇది కీలక ముందడుగుగా - మిగతా3లో



## వారికి మాత్రమే టికెట్లు ఇస్తాం

- కేటీఆర్ సంచలన ప్రకటన..!!
- 2023 ఎన్నికల్లో సీట్ల విషయంలో చోటు చేసుకున్న పొరపాట్లతో ఈ సారి బీఆర్ఎస్ ముందస్తుగానే అప్రమత్తం
- పూర్తి స్థాయి సమాచారంతో సర్వేల ద్వారా ఎవరు గెలుస్తారో వారికే సీటు
- ప్రజల చుట్టూ తిరిగే నాయకులకు సర్వేల ఆధారంగానే టికెట్లు ఇస్తాం

## అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దు

- పౌర సరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- తాలు, తరుగు పేరుతో కోతలు వేస్తే కఠిన చర్యలు తప్పవు
- రైతుకు నష్టం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదు
- కాంటా కోసం వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి
- కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం



## లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు

- నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్-యూజీ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్



మహాన్ న్యూస్

# హ్యామ్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

భావిస్తున్నారు. హ్యామ్ టెండర్లకు సంబంధించిన ఫైనాన్షియల్ బిడ్‌లను ఇటీవల అధికారులు తెరిచినప్పుడు పలువురు గుత్తేదారులు అంచనా వ్యయాన్ని మించి ధరలను కోట్ చేసినట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా స్పందించినట్లు సమాచారం. ప్రాజెక్టుల వ్యయం 5 శాతానికి మించి పెరగకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు మరోసారి నివేదికల్లో మార్పులు చేసి మంత్రివర్గం ముందు సమర్పించారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని ఆదా చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ నిర్ణయం సూచిస్తోంది.

**గుత్తేదారులకు ప్రభుత్వ మద్దతు**

హ్యామ్ మోడల్‌లో గుత్తేదారులు తమ వాటాగా 60 శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారికి కొన్ని ఆర్థిక సడలింపులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గుత్తేదారుల వాటాపై వర్తించే జీఎస్టీకి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది. దాదాపు 9.30 శాతం మేర జీఎస్టీ మొత్తాన్ని రీయింబర్స్ చేయనున్నట్లు సమాచారం. అలాగే రహదారుల నిర్వహణలో భాగంగా అవసరమయ్యే పెట్రోలింగ్, అంబులెన్స్ వాహనాల ఖర్చు సుమారు 4.46 శాతం వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇకపై ఈ వాహనాలను ప్రభుత్వమే సమకూర్చాలని నిర్ణయించారు. ఈ చర్యల వల్ల గుత్తేదారులపై ఆర్థిక భారం తగ్గి, అదనపు కోట్ 5 శాతంలోపే ఉండేలా అవకాశం ఏర్పడనుంది.

**సిద్దిపేటలో అత్యధిక ఎక్సెస్**

ఆర్అండ్‌బీ శాఖ టెండర్లలో వచ్చిన అదనపు కోట్‌ల వివరాలను కూడా అధికారులు మంత్రివర్గం ముందు ఉంచారు. అందులో అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో కీస్టోన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 75 శాతం అదనపు కోట్



చేసినట్లు సమాచారం. మరోవైపు అత్యల్పంగా ఖమ్మం-2 ప్యాకేజీలో మేఘా సంస్థ 14.40 శాతం మాత్రమే కోట్ చేసినట్లు తెలిసింది. ఈ తేడాలు ప్రాజెక్టు వ్యయాలపై చర్చకు దారి తీశాయి.

**గ్రామీణ రహదారులకూ ప్రాధాన్యం**

కేవలం ప్రధాన రహదారులకే కాకుండా గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తొలి దశలో 2,162 గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొత్తం 7,450 కిలోమీటర్ల మేర 17 ప్యాకేజీలుగా పనులు చేపట్టేందుకు మంత్రిమండలి అనుమతులు ఇచ్చింది. వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**జూన్ 2న శంకుస్థాపనకు సిద్ధం**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలపడే అవకాశం ఉంది.

# ఔటర్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌లు
# ఐదేళ్లలో 5 లక్షల కొత్త ఉద్యోగాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి ఐదు ప్రపంచ శ్రేణి లైఫ్ సైన్సెస్ సెంటర్లలో ఒకటిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయనుంది. ఫలితంగా ఈ రంగంలో రానున్న ఐదేళ్ల కాలంలో కొత్త ఉద్యోగాలు కల్పించే తెలంగాణ నెక్స్?జెన్ లైఫ్ సైన్సెస్ విధానాన్ని రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. గ్రీన్ ఫార్మాసిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వికేంద్రీకరణ, రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్, తయారీ, సేవలు, నూతన ఆవిష్కరణలు, సమగ్ర, సమతౌల్యంతో కూడిన పారిశ్రామిక అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో చేయనననట్లుగా సమాచారం. 2026-2030 మధ్య కనీసం 25 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులను ఆకర్షించేవిదంగా లక్ష్యాన్ని పెట్టుకుంది. లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ఈ విధానాన్ని సిద్ధం చేసింది. సమతుల, వికేంద్రీకృత, సమగ్ర పారిశ్రామికాభివృద్ధి కోసం ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ(ఓఆర్?ఆర్?) 1,000 నుంచి 3,000 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేయనుంది. క్లినికల్ పరిశోధనలు, డయాగ్నస్టిక్స్, మెడికల్ ఆరోగ్య సంరక్షణ అందించేవిధంగా, ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి ఈ విధానం ఎంతగానో తోడ్పడుతుంది. తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్ నైపుణ్య శిక్షణ(స్కిల్ ట్రైనింగ్) కల్పించడం ద్వారా అవసరమైన మానవ వనరులను సిద్ధం చేయనుంది. అంకుర సంస్థలు, పరిశోధనలకు అవసరమైన పెట్టుబడులకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) కింద తొలుత రూ.100 కోట్లతో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తుంది. భవిష్యత్?లో రూ.1,000 కోట్లకు పెంచనుంది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్, వైద్యపరికరాలకు సంబంధించిన రంగాలకు తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంది.

**అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు :**

రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ యూనిట్లను పారిశ్రామిక సంస్థలుగా వర్గీకరించి, తయారీ యూనిట్లతో సమానంగా ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సాహకాలు అందించనుందనున్నట్లుగా సమాచారం. తద్వారా మరిన్ని అత్యాధునిక పరిశోధనలు, ఆవిష్కరణలు కార్యకలాపాలను ప్రోత్సహించి లైఫ్ సైన్సెస్



రంగంలో తెలంగాణ స్థానం బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. బయలాజిక్స్, ఫ్రాంటియర్ ఆర్అండ్‌డీ, ఆధునిక తయారీ, సెల్ అండ్ జీన్ చికిత్స, బయోసెమిలర్స్, ఎంఆర్ఎన్ఏ ప్లాట్‌ఫాం, సీఆర్ఐఎస్ పీఆర్ టెక్నాలజీ, యాంటీబాడీ డ్రగ్ కాంజుగేట్స్, ఒలిగోన్యూక్లియోటైడ్స్, పెప్టైడ్స్, ప్రెసిషన్‌తో పాటు తదుపరి తరం టెక్నాలజీలు, ప్లాట్‌ఫాంలను అభివృద్ధి చేస్తుంది. క్లినికల్ పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా అది రోగనిర్ధారిత క్లినికల్ రిజిస్ట్రీలు, క్లినికల్ ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తుంది.

**జీవోన్ వ్యాలీ విస్తరణ**

గ్రీన్ ఫార్మాసిటీని ఏర్పాటు చేసేందుకు కృషి. వ్యర్థాలను బయటకు పంపించే పరిస్థితి లేకుండా జీరో లిక్విడ్ డిశ్చార్జి (జెడ్ఎల్‌డీ) అమలయ్యేవిధంగా సుస్థిరమైన, సమగ్ర పారిశ్రామిక క్లస్టర్లు, సెంట్రల్ వేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్, ఇంధన వ్యవస్థలతో నెట్‌జీరో పద్ధతి అమలు చేస్తుంది. జీనోమ్‌వ్యాలీని 300 ఎకరాల వరకు విస్తరించేందుకు చర్యలు వైద్యపరికరాలు, డయాగ్నస్టిక్స్‌లో పరిశోధనలు, తయారీకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో వైద్యపరికరాల సెంటర్?ను విస్తరించనుంది. భద్రతా నియమాలకు లోబడే లైఫ్ సైన్సెస్ సెంటర్లలో 24 గంటల కార్యకలాపాలకు అనుమతిస్తుంది. నిర్దిష్ట సమయంలోగా ప్రతిపాదనలకు ఆమోదం, డీమ్డ్ ఆమోదాలతో అనుమతులకు టీజీ-ఐపాస్ పద్ధతిని ప్రభుత్వం అమలు చేస్తుంది. కేంద్ర అనుమతి సంస్థలతో సంప్రదింపులు చేసేందుకు కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. అర్హత కలిగినటువంటి ఆర్థిక ప్రోత్సాహకాలును అందించనున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరక స్టాంపుడ్యూటీ మినహాయింపు, మూలధన పెట్టుబడి రాయితీలు, విద్యుత్తు సబ్సిడీలు, భూమి వ్యయం, రాష్ట్ర వస్తుసేవల పన్నుల తిరిగి చెల్లింపులు, భూమి బదిలీ ఛార్జీల మినహాయింపులను ఈ విధానంలో చేర్చింది.

# మరో మూడు రోజులు తీవ్ర వడగాలులు

**హైదరాబాద్:** రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వడగాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణంక కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా... దీనికితోడు వడగాలులతో ప్రజలు అక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈనెల 26 వరకు కుమ్రంభీం ఆసిఫాబాద్ మంచి ర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, అయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబా బాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లో త్రీవ వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ చెరిపింది. ఈ మేరకు ఈ జిల్లాలకు ఆరెంజె అలర్ట్ జారీ చేసింది. రాత్రిపూట కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 30 డిగ్రీల మేర ఉంటాయని వివరించింది. శని వారం రాష్ట్రంలో అత్యవరంగా ధర్మపురి మండలం బుద్ధిశిపల్లిలో 48.3 డిగ్రీల సెల్సియస్ ఇష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రం. లోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు చురుకుగా నైరుతి రుతుపవనాలు నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులు శీలిస్తే గరిష్ఠ ఉష్ణోగ్రత అమ్మంలో 44.8 డిగ్రీలుగా నమోదైంది. మరో రెండ్రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన భాగాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలలోకి విస్తరించమన్నాయి. ఈనెల 26న కేరళలోకి ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతా వరణ శాఖ తెలిపింది. నైరుతి బిహార్, దాని పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల చక్ర వాహత ఆవర్తనం శనివారం జార్ఖండ్ ఉత్తర రత్తీస్ గఢ్, ఒడిశాల మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టం నుంచి సగటున 0.8 కిలోమీటర్ల ఎత్తులో



కొనసాగుతోంది. అది, సోమవారాల్లో రాష్ట్రంలోని తూర్పు ఉత్తర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్గాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వివరించింది.

## పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం..

ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు..

రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సమావేశం



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 24:** పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కెసిఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.. కానీ పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం.. అని రాష్ట్ర క్రీడలు, పాడి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని, కానీ కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని, 58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని, చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం, అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని, సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా, భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.కాళేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. జనగణనతో కొత్త వెలుగు.. జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఉమ్మడి పాలమూరు ప్రాజెక్ట్ పై ప్రత్యేక అభిమానం చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణ కు

రూ.583 కోట్లు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వం..

ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం మరియు ప్రజాహితం కోరుకుంటుంది..

కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి





**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 24:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలో చేసిన ఎన్నో వాగ్దానాలను ఇచ్చిన మాటలను మరియు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసింది. అధికారం రాక ముందు లక్ష్మి దీపల్లి ప్రాజెక్ట్ ను నేను పూర్తిగా దగ్గరుండి చేసుకుంటా ఇక్కడే కుర్చీ వేసుకొని ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తానన మాట ఇచ్చిన మాజీ ముక్య మంత్రి కేటీఆర్ మనకు చాలా అన్యాయం చేశారు ఉమ్మడి పాలమూరు నల్గొండ రంగారెడ్డి జిల్లాల సాగునీటి సాగునీటి కష్టాలను దూరం చేస్తానని 10. సంవత్సరాలు అధికారంలో ఉంది కూడా ఇక్కడి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవటం చాలా దురదృష్టకరం కేవలం కాళేశ్వరం పేరుతో కోట్లు కూడా గట్టే పనిలో పడి సంవత్సరాలు గడిచిపోయ్యాయి ఆయన పాలమూరు ప్రాజెక్టులపై కేవలం సవతి తల్లి ప్రేమ మొసలి కన్నీరు నాటకం ఆడారని కొందుర్గ్ మండల అధికార పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్మీదేపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కోసం .587 కోట్లను విడుదల చేసిన సబ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటాలకు పాలాభిషేక కార్యక్రమం పెద్ద ఎత్తున చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛకు ఒక మైలురాయి పడిందని అదే మన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్లను ను ప్రాజెక్ట్ నిర్మాణానికి భూసేకరణ కు అవసరమైన నిధులు మంజూరు చేసిన శుభ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు సందడి వాతావరణం కనిపించింది అయితే ప్రభుత్వం 587 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మ్మెల్యే శంకరన్నకు మన కొందుర్గు మండల రైతాంగం తరుపున ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు కోగూరి పురుషోత్తం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి, నాయకులు బాలరాజ్ గౌడ్, నాళమోని శ్రీధర్,రాయికల్ శ్రీనువాస్,సుదర్శన్ గౌడ్ జాకారం శేఖర్ జాక్ నాయకులు వెంకట్రామ్ రెడ్డి కరుణాకర్,జనార్దన్ సర్పంచులు శ్రీను నాయక్,గోపాల్ నాయక్, కనకమామిడి అంజయ్య రమేష్, రాజకుమార్,అమర్ నాథ్ రెడ్డి,యాదయ్య తదితరులు హాజరయ్యారు.. అని ఆయన మీడియాకు ఒక ప్రకటన తెలిపారు..

మహాన్ న్యూస్

# నాగం జనార్దన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు జన్మదిన జరుపుకుంటున్న పెద్దలు నాగం జనార్దన్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడైన నాగం జనార్దన్ రెడ్డి గారు వీరి యొక్క జననం, 22,5,1948, ఆ రోజున జన్మించినాడు ఆయన స్వగ్రామం నాగర్కర్నూల్ మండలంలోని నాగపూర్ గ్రామం ఆ ఊరి పేరే ఆయన ఇంటిపేరు అయింది మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూల్ శాసనసభ నియోజకవర్గ నుండి ఐదు సార్లు గెలుపొందినడు తెలుగుదేశం ప్రభుత్వంలో పలు మంత్రి పదవులు నిర్వహించినాడు తెలంగాణ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి పదవికి రాజీనామా సమర్పించి తెలంగాణ నగరాను స్థాపించాడు 2012 3 ఎన్నికలలో ఇండిపెండెంట్గా బరిలో దిగి మరోసారి విజయం సాధించారు వ్యక్తిగత వివరాలు, 1948 మే 22 వయస్సు 78 సంవత్సరములు మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూల్ మండలం నాగపూర్ గ్రామం రాజకీయ పార్టీ బి ఆర్ ఎస్ ఇతర రాజకీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి టిడిపి జీవిత భాగస్వామి సుగుణ సంతానం ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వీరి కుటుంబం ఆ గ్రామంలో ఉన్నత కుటుంబం ఆయన తండ్రి ఆ రోజుల్లో ఎక్సైజ్ కాంట్రాక్టు నిర్వహించేవాడు ఆయన తండ్రి పేరు వెంకటస్వామి తల్లి నారాయణమ్మ మూడో తరగతి దాకా ఊర్లోనే చదివాడు ఆ తరువాత పియుసి దాకా నాగర్కర్నూలు జరిగింది తర్వాత ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్యభ్యాసం అప్పట్లో తెలంగాణ ఉద్యమం ప్రభలంగా ఉండటంతో పాటు విశ్వవిద్యాలయం కేంద్రంగా నడుస్తుండటంతో ఆయన ఈ ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు చాలాసార్లు అరెస్టు అయ్యాడు రాజకీయ జీవితం వైద్య విద్య పూర్తయ్యాక 1976 లో నాగర్ కర్నూలులో వైద్యునిగా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి 1983లో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేశాడు 52 ఓట్ల తేడాతో ఓడిపోయాడు మళ్ళీ 1985లో జరిగిన ఉప ఎన్నికలలో పోటీ చేసి గెలిచాడు 1989లో తెలుగుదేశం పార్టీ టికెట్ పోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు మళ్ళీ 1984లో మళ్లీ తెలుగుదేశం లో చేరి టికెట్ సంపాదించి విజయం సాధించాడు అప్పటినుంచి ఇప్పటిదాకా వరుసగా నాలుగు సార్లు మొత్తం ఐదు సార్లు నాగర్ కర్నూల్ శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు నాగం జనార్దన్ రెడ్డి 1995 నుండి 2004 వరకు ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు తెలుగుదేశం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేయడం పార్టీ అధ్యక్షుడునే విమర్శించడం ద్వారా పార్టీ నుండి 2011లో బహిష్కరించారు 2011 నుండి 2012లో తెలంగాణ విషయంలో నాగం జనార్దన్ రెడ్డి టిడిపికి రాజీనామా చేసి ఆ తరువాత తెలంగాణ నగర సమితిని ఏర్పాటు చేశాడు 2013 జూన్ 3న హైదరాబాద్లో జరిగిన బహిరంగ సభ సమావేశం ద్వారా భారతీయ జనతా పార్టీల చేరారు నాగం జనార్దన్ రెడ్డి 2014 ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానం నుండి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయినాడు బిజెపి తీరు పట్ల అసంతృప్తిగా ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేసి 2018లో న్యూఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు నాగం జనార్దన్ రెడ్డి 2022 డిసెంబర్ 10న తెలంగాణ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు నాగం జనార్దన్ రెడ్డి 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాగర్కర్నూల్ టికెట్ ఆశించగా ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ హైకామా టికెట్ కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబర్ 31న తెలంగాణ భవన్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు  నేడు వీరి యొక్క జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం  మరియు అన్నగారు నేను ఇద్దరం కూడా పూర్వ  విద్యార్థులము అని చెప్పడానికి సంతోషిస్తున్నాను పూర్వ విద్యార్థులం అనగా స్వర్గీయ ఎన్ టి రామారావు  అన్నగారి యొక్క



నాగం జనార్థన్ రెడ్డి

గండిపేట లో ఉన్నటువంటి తెలుగు కుటీరంలో 1982లో నేను తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది క్రియాశీలకంగా ఆ యొక్క సమావేశాలలో పాల్గొనే వాడిని అక్కడికి అన్న గారు కూడా తరచుగా వచ్చేవాడు అందుకే మేమిద్దరం కూడా మాకు మొదటి  ఓనమాలు మరియు పెద్ద బాలశిక్ష నేర్పించింది తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్ టి రామారావు గారు మరియు గండిపేట లో ఉన్నటువంటి తెలుగు కుటీరం లో నేర్చుకోవడం జరిగింది కర్నాటి మనోహర్ బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## గూడపు వెంకన్న కాంగ్రెస్ నాయకులు దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్.



**మహాన్ న్యూస్ మే 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి కౌసల్య కాలనీకి చెందిన గూడెపు రవీంద్రనాథ్ తండ్రి వెంకన్న గత కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైన సందర్భంగా ఈరోజు వారు ఏర్పాటు చేసుకున్న దశదిన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి పరామర్శించినారు.

## బిజెపి జెండాను ఆవిష్కరించిన( 18వ సంకల్ప యాత్ర) మాజీ తాజా కార్పొరేటర్ రావుల శేషగిరి.



**మ హాన్ న్యూస్ మే 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఔట్ లో 18వ రోజు గాజుల రామారావు డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ రావుల శేషగిరి చేపట్టిన సంకల్పయాత్ర గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి జెండాను ఆవిష్కరించి ప్రతి ఇంటిని సందర్శించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు ప్రజల ఆశీస్సులు మోడీ గారి పాలన పై వారి నమ్మకం అద్భుతం ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత మురళీకృష్ణ రావుల రాజు బాలాజీ లేఅవుట్ కమిటీ సభ్యులు అరుణ్ కృష్ణ రాజ్ కుమార్ రామాచారి పాండు స్వామి కృష్ణమోహన్ శ్రీనివాసరావు దామోదర్ సరోజినీ భాస్కర్ జగదీష్ గురు స్వామి తిరుపతి దిల్ రాజు రమేష్ బాబు మంజునాథ్ అప్పయ్య కార్తీక్ కోటిరెడ్డి గురువయ్య రాజేష్ వరాల మహేష్ సందీప్ సాయికిరణ్ యాదవ్ రెడ్డి శ్రీనివాసరావు అఖిలస్థాయి చోలేశ్వరి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ వడ్డెర నూతన ఆత్మీయ సమ్మేళన గౌరవ అతిథి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.



**మహాన్ న్యూస్ మే 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజులకర్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజు రేణుక నారాయణ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక మాజీ శాసనసభ్యులు గౌరవ అతిథి గా విచ్చేసినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన చైర్మన్ రేణుక నారాయణ కి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ వడ్డెర కులస్తుల అభివృద్ధికి వారు ఎదుర్కొంటున్న సమస్యల కు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వండర్లా సమస్యలను పరిష్కరించాలని తెలియజేస్తానని హామీ ఇచ్చారు అనంతరము శ్రీశైలం గౌడ్ ను చైర్మన్ రేణుక శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజు శ్రీనివాస్ గోరుల సరిత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిబాబు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామక్కపేట ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతుల ప్రధానం!



**మహాన్ న్యూస్,దుబ్బాక,మే 24:** దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో నిర్వహించిన రామక్కపేట ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లో ప్రతిభ చాటి, గెలుపొందిన క్రీడాకారులకు రిటైర్డ్ ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డికి సహకారంతో క్రికెట్ బ్యాట్లను బహుకరించడం జరిగింది. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ బహుమతులను ప్రధానం చేసినందుకు గాను రిటైర్డ్ ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డికి రామక్కపేట గ్రామ సర్పంచ్ కొండ విటోభకి,ఉప సర్పంచ్ కి,వార్డు మెంబర్లకు రామక్కపేట క్రికెట్ క్లబ్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా  గ్రామ క్రీడాకారులు ఇలాగే తమ క్రీడా స్ఫూర్తిని చాటుకుంటూ, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు

## ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కడియాల బుచ్చిబాబు గారి జన్మదినం సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ గారు, నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలు శుభాకార్యక్రమాలలో పాల్గోని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో పార్టీ నాయకులు తోట హరీష్ గారి కుమార్తె కుమారుల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో పార్టీ నాయకురాలు షేక్ మౌలాబీ గారి మనుమల్ల అఖిక కార్యక్రమం లో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి పాల్గోని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు...

## టి పి సి సి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ ఆగ్రశ్రేణి కాంగ్రెస్ నాయకులు.







**మహాన్ న్యూస్ మే 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా చిత్రపటం ద్వారా కుత్బుల్లాపూర్ అగ్రశ్రేణి నాయకులు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. . వీరితోపాటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ యువజన నాయకులు గుమస్తా మధుసూదన్, మాజీ ఎన్ఎస్ఐ టి పి సి సి ప్రధాన కార్యదర్శి పంతులు సాయికుమార్ పటేల్, టి పి సి సి స్టేట్ లీగల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్, తెలంగాణ లేబర్ ప్రధాన కార్యదర్శి శరగడం నరసింహారావు, మహిళా నాయకురాలు లు మాజీ కార్పొరేటర్లు క్రియాశీల నాయకులు శుభాకాంక్షలు తదితరులు తెలిపారు.

## కూకట్పల్లి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గౌరవ ముఖ్య అతిథి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు.




**మ హన్ న్యూస్ 24 మే మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్.** కూకట్పల్లి నియోజకవర్గం వేదికగా ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారము మే నెల 25వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రీ కేటీఆర్ గారు బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనచున్నారు ఈ సమావేశం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత రవి బి ఆర్ ఎస్ కుటుంబీకులకు ఆహ్వానం పలుకుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేరుపేరునా కోరుతూ పేపర్ ప్రకటన కు విడుదల చేశారు ఈ ఈ బృహతరమైన విస్తృత స్థాయి సమావేశానికి అందరూ ఆహ్వానితులే.

## అమెరికాలో ఉన్నటువంటి నా తమ్ముడు కర్నాటి అంజన్ గారిని కలిసిన డాక్టర్ కిషన్ పోరండ్ల మీ ఇద్దరి కలయిక సంతోషం మీ అన్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** అమెరికాలో ఉన్నటువంటి నా కర్నాటి వంశం నా కర్నాటి కుటుంబం నా సద్బృత మహా రుషి గోత్రం నా కర్నాటి అంజన్ గారిని కర్నాటి అంజన్ అంటేనే అమెరికాలో ఒక బ్రాండ్ ఒక కర్నాటి గతంలోనే అమెరికాలోని ఒక స్టేట్ కి ఎలక్షన్లో పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోయిన నా తమ్ముడు మళ్లీ ఎలక్షన్లో గెలవాలని గెలిచి తీరుతాడని పట్టు సాధిస్తాడని కర్నాటి అంటేనే కఠోర నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగే వాడు నా తమ్ముడు కూడా వచ్చే ఎలక్షన్లలో గెలవాలని కోరుకుంటూ మీ అన్న నిన్ను అభిమానించే కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ ఇద్దరి కలయిక నాకు చాలా సంతోషాన్ని చాలా ఆనందాన్ని చాలా ఆప్యాయతను కలిగించిందని చెప్పడానికి హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను నాకు, 22,5,2026, రోజున అన్న డాక్టర్ కిషన్ పోరండ్ల గారు ఫోన్ చేయడం జరిగింది అన్నా మీకు కర్నాటి అంజన్ ఏమి కావాలి అని అడిగినచో నా తమ్ముడని జవాబు ఇవ్వడం జరిగింది మరి మీ ఇద్దరి కలయిక నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది కర్నాటి పోరండ్ల మీ కలయిక కలకాలం సంతోషంగా ఆనందంగా ఆప్యాయంగా ఉండాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, అమెరికాలో కూడా మన పద్మశాలి సమాజాన్ని మన నేత సమాజాన్ని చేనేత సమాజాన్ని అందరిని కూడా ముందుకు నడిపిస్తున్న మా ముద్దుబిడ్డ కర్నాటి అంజన్ గారు అని సగర్వంగా చెప్పుతా ఉన్నాను అక్కడ ఉన్నటువంటి మన ప్రవాస భారతీయులు మన పద్మశాలి సమాజం వారందరికీ కూడా అంజన్ గారి యొక్క వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ,ఔెఔె , తరపున అందరిని ఆదుకుంటూ అందరికీ పెళ్లి సంబంధాలు కుదిరిస్తూ సమాజ సేవ చేస్తున్న నా తమ్ముడు కర్నాటి అంజన్ గారికి అభినందనలు శుభాకాంక్షలు

## కుబీర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం .





**మహన్ న్యూస్ మే (24) నిర్మల్ జిల్లా కుబీర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో** 1995-1996 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో నిర్వహించారు. గురువులకు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. చదువుల తల్లిసరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి. జ్యోతిని వెలిగించారు .గురువులకు సన్మానాలు చేశారు. 1995-1996 సంవత్సరాలలో చదువుకున్న అప్పటి తీపి కబుర్లు ఒకరికొకరు చెప్పుకున్నారు. ఒకరికొకరు పరిచయాలు చేసుకున్నారు. శ్రీకాంత్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపినారు. 1995-1996 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 80 వరకు హాజరైనారు. 30 సంవత్సరాల అయిన తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## వివిధ యూనియన్ ల నుంచి ఎంప్లాయిస్ యూనియన్ లో భారీగా చేరికలు




**మహాన్ న్యూస్ 24/7..మే 24..**తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ యొక్క పోరాట పటిమ, కార్మికుల సంక్షేమం, కార్మికుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం యొక్క పని తీరు ని చూసి, స్వచ్ఛందంగా వివిధ యూనియన్ ల నుంచి భారీగా ఎంప్లాయిస్ యూనియన్ లో చేరడం జరిగింది.. ఆదివారం మిధాని డిపో వద్ద ఉన్న గ్రౌండ్ ఫంక్షన్ హాల్ లో మిధాని డిపో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది .. ఇట్టి కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబు గారు రాష్ట్ర నాయకులు ఖం తీవసుఎ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపిక చేయడం జరిగింది ..డిపో ప్రెసిడెంట్గా యాదగిరి, డిపో సెక్రటరీగా ఎండి జలీల్, ట్రెజరీగా రాయప్ప జాయింట్ సెక్రటరీగా ఎండి ఆరిఫ్ గారిని ఎన్నుకోవడం జరిగింది..... ఇట్టి కార్యక్రమం లో అధిక సంఖ్యలో కార్మికులు హాజరైనారు..

## సంఘీ శెట్టి వజ్రమ్మ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లర్పిస్తూ కన్నీటి వీడ్కోలతో కర్నాటి మనోహర్





**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గీయ సంఘీ శెట్టి వజ్రమ్మ గారు రాత్రి, 23,5,2026,, రోజున ఆకస్మితంగా గుండెపోటుతో మరణించడం జరిగింది అని చెప్పడానికి చింతిస్తున్నాను మరియు వారు హార్ట్ ఎటాక్ తో చనిపోయారని ఇప్పుడే నా సోదరుడు నాకు అత్యంత సన్నిహితుడు సంగిశెట్టి శ్రీనివాస్ గారు నాకు తెలపడం జరిగింది వజ్రమ్మ గారు మీరు వజ్రం లాంటి కొడుకుకు జన్మనిచ్చినందుకు నీకు పాదాభివందనాలు తెలియజేస్తున్నాను ఎందుకనగా సంగిశెట్టి శ్రీనివాస్ అంటేనే ఒక బ్రాండ్ ఒక ఐఎస్ఐ ఆయన మాటలు ఆయన భాష ఆయన ఉపన్యాసం ఒక్కొక్క మాట ఏకే 47 తూటా లాంటి మాటలతో వారు మేధావులు ఒక గొప్ప పరిశోధకుడిని విమర్శకుడిని బిసి చింతనపరుడుని కన్న మీలాంటి తల్లులకు మేమందరము కూడా రుణపడి ఉంటామని మరొకసారి తెలియజేస్తున్నాను మరియు సంగిశెట్టి శ్రీనివాస్ గారు నాకు అత్యంత సన్నిహితుడు నాకు తమ్ముడు మీరు రాత్రి గుండెపోటుతో మరణించారని తెలిసి చలించిపోయాను దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను కన్నీటి ధారాలతో కర్నాటి మనోహర్ మీకు నివాళు లర్పిస్తూ మరొకసారి వజ్రమ్మ గారు మీరు ఒక వజ్రం లాంటి శ్రీనివాస్ గారికి జన్మనిచ్చినందుకు మేము అందరం కూడా నీకు చేతులెత్తి చేతులు జోడించి నమస్సుమాంజలి తెలియజేస్తున్నాను మరియు మీరు ఏ లోకంలో ఉన్న మీయొక్క ఆత్మ శాంతించాలని అలాగే మీరు మీ యొక్క కొడుకులకు మీ యొక్క కోడళ్ళకు మీ యొక్క బిడ్డలకు మీ యొక్క అల్లుళ్లకు మీ యొక్క మనవలకు మీ యొక్క మనవరాళ్లకు వారందరికీ కూడా మీ యొక్క ఆశీస్సులు ఉండాలి మీ యొక్క దీవెనలు ఉండాలి మీరు ఈరోజు స్వర్గంలో ఉన్నారని ఉంటారని ఆ భగవంతుని వేడుకుంటూ మీకు ఈ రోజు వరకు 84 సంవత్సరములు మరి సంపూర్ణ ఆరోగ్యంతో ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా 84 సంవత్సరములు జీవించిన మీకు బీపీ గాని షుగర్ గాని ఏలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా మీరు ఈరోజు స్వర్గ లోకాలకు వెళ్ళినందుకు మీరు స్వర్గ లోకానికే వెళ్లారని మీరు మీ యొక్క కుటుంబానికి ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ మీకు కూడా ఒక కొడుకులా నా తల్లిలా నీకు మరొకసారి పాదాభివందనాలు తెలియజేసుకుంటూ ఓం శాంతి ఓం శాంతి సంగిశెట్టి వజ్రమ్మ గారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు నివాళి అర్పిస్తూ తీవ్ర సంతాపం వ్యక్తపరుస్తూ కర్నాటి మనోహర్ మీ కొడుకు లాంటివాడు నీ పెద్ద కొడుకు ప్రస్తుతం నా యొక్క వయసు 72 సంవత్సరములు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## పూసపాటి అశోక్ గజపతి రాజు ధర్మపత్ని సునీల కు పెళ్లిరోజు శుభాకాంక్షలు అభినందనలు మీ కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు గౌరవ పెద్దలు పూసపాటి అశోక్ గజపతిరాజు గారు వారి ధర్మపత్ని సునీల గార్లకు అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్ మహేశ్వరం, నేడు పెళ్లి రోజు జరుపుకుంటున్న పూసపాటి అశోక్ గజపతి రాజు గారు ధర్మపత్ని సునీల గార్లకు మరొకసారి అభినందనలు శు భాకాంక్షలు తెలియపరుస్తూ, పూసపాటి అశోక్ గజపతిరాజు విజయనగరం నుండి 16వ లోక్సభ సభ్యులు తెలుగుదేశం పార్టీ పౌర విమానాయన శాఖ మాత్యులు వీరి యొక్క జననము 1951 జూన్ 16 రాజకీయ నేత అతను విజయనగరం ఎస్టేట్ కు ప్రస్తుత రాజు అతను ప్రస్తుతం 2025 జూలై 26 నుండి గోవా గవర్నర్గా పనిచేయుచున్నారు వ్యక్తిగత వివరాలు 1951 జూన్ 26 వయసు 74 సంవత్సరంలో మద్రాస్ రాష్ట్రం భారతదేశంలో ప్రస్తుతం చెన్నై తమిళనాడు రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ వీధి జీవిత భాగస్వామి సునీల గజపతిరాజు సంతానం ఆదితి గజపతిరాజు విద్యా గజపతిరాజు కుమార్తెలు నివాసం విజయనగరం పూర్వ విద్యార్థి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యక్తిగత జీవితం పూసపాటి అశోక్ గజపతిరాజు పూసపాటి వంశానికి చెందినవారు ఈ వంశం సూర్యవంశానికి చెందిన ఉదయపూర్ మహారాణా కుటుంబానికి చెందినది త్రేత్రాయుగపు శ్రీరాముడు ఈ వంశం వాడే వీరు తండ్రి పూసపాటి విజయరామ గజపతిరాజు కూడా విజయనగరం రాజా సాహెబ్ వారు 1924 మే 1 నుండి 1995 నవంబర్ 14 వరకు భారత పార్లమెంట్ సభ్యులుగా పని చేసినారు అశోక్ గజపతిరాజు సతీమణి సునీల గజపతిరాజు విజయనగరం మున్సిపల్ చైర్మన్ గా పని చేసినారు ఆయన కుమార్తె అతిథి గజపతిరాజు 20 24 శాసనసభ ఎన్నికల్లో విజయనగరం శాసనసభ నియోజకవర్గము నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైనారు రాజకీయ ప్రస్థానం అశోక్ గజపతిరాజు తొలిసారిగా జనతా పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1978 ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆ తరువాత స్వర్గీయ అన్న ఎన్టీఆర్ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీలో చేరి, 1983, 1985, 1989, 1994, 1999, 2009, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి ఎన్టీ రామారావు గారి యొక్క మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ వాణిజ్య శాఖ పన్నుల మంత్రిగా మరియు చంద్రబాబు నాయుడు గారి మంత్రివర్గంలో ఆర్థిక శాఖ శాసనసభ వ్యవహారాలు రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేసినడు అశోక్ గజపతిరాజు 2014లో జరిగిన లోక్సభ ఎన్నికలలో విజయనగరం లోకసభ నియోజకవర్గ నుండి లోక్సభ సభ్యుడిగా ఎన్నికై 2014 నుండి 2018 వరకు పౌర విమానాయన శాఖ మంత్రిగా పనిచేసే భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరిలో కీలకంగా వ్యవహరించారు ప్రస్తుతం అశోక్ గజపతిరాజు గారు గోవా గవర్నర్గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం 20 25 జూలై 14న ఉత్తర్వులు జారీ చేసినారు మరియు వీరు విజయనగరానికి చాలా పెద్ద గజపతిరాజులు గజపతి అనినచో ఏనుగు లాంటి వ్యక్తులు మహా శక్తులు వీరు విజయనగర్ సామ్రాజ్యాన్ని ఏలిన రాజులు వీరు నేడు వీరి యొక్క వివాహ వార్షికోత్సవం సందర్భంగా అశోక్ గజపతి రాజు గారికి వీరి ధర్మపత్ని సునీల గజపతి రాజు గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు ఆలిండియా, వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

## వెంకన్న ధర్మపత్ని పద్మావతి కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అభినందనలు మీ కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు 31వ వార్షికోత్సవం జరుపుకుంటున్న మా పద్మశాలి ముద్దుబిడ్డ నాకు అత్యంత సన్నిహితుడు ఎర్రమాద వెంకన్న నేత ధర్మపత్ని పద్మావతి గార్లకు అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ఎర్ర మాద వెంకన్నగా పిలువబడు మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ ప్రతి ఒక్కరికి చేయూతనిస్తూ అందరికీ తలలో నాలుకగా వ్యవహరిస్తూ బీసీ సమాజం కోసం బీసీల బాగోగుల కోసం బీసీల అభ్యున్నతి కోసం బీసీలకు చట్టసభలలో వాటాల కోసం 42% రిజర్వేషన్ కోసం మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో 24/7 సేవలందిస్తున్న నా తమ్ముడు వెంకన్న గారికి మరియు వీరితోపాటు నేను కూడా అనగా కర్నాటి మనోహర్ని కూడా చిరంజీవులు అన్నగారికి చేదోడు వాదోడుగా ఉంటూ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ అన్న గారు ఎప్పుడు పిలిచిన ఎక్కడ పిలిచిన ఏ సమావేశంలో అయినను అన్నతో పాటు నేను నాతో పాటు నా తమ్ముడు వెంకన్న నేత మేమందరం కూడా ప్రజల కోసం ప్రగతి కోసం మా అందరి దేహాలు అని తెలియజేస్తూ నేడు మా తమ్ముడు వెంకన్న నేత ధర్మపత్ని పద్మావతి గార్లకు మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ఎర్ర మాద వెంకన్న, ముఖ్య విషయం ఏమిటి అంటే గతంలో ఒక వందల సంవత్సరముల క్రితం వీరి యొక్క ఇంటి పేరు ఎర్రమందారం గా ఉండినది అది క్రమేపి ఎర్రమందారం అనడానికి రాకపోవడం వలన దానిని ఎర్ర మాదా వెంకన్న అని పిలుస్తా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు నేడు మా తమ్ముడు వెంకన్న నేత గారి ధర్మపత్ని పద్మావతి గార్ల పెళ్లిరోజు సందర్భంగా మరొకసారి అభినందనలు శు భాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ నిన్ను అభిమానించే మీ అన్న కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మహా సభ విజయవంతం





**మహాన్ న్యూస్ చేవెళ్ల** మహిళా రిజర్వేషన్ అమలు, పెరిగిన ఇంధన ధరలపై పోరాటానికి మహిళా కాంగ్రెస్ సిద్ధం - 24వ తేదీ రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి మహిళా మహా సభలో తీర్మానం - రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతిభీశీభరత్ లిముఖ్య అతిథి లుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గౌరవ శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ లి మరియు లిరంగారెడ్డి జిల్లా ఙజఙ అధ్యక్షులు మరియు ుఖభీ×ఙజ చైర్మన్ శ్రీ చల్లా నరసింహ రెడ్డి లి మరియు ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ , లిచేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ లి శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఏంఎల్ఏ శ్రీ జగదీశ్వర్ గౌడ్ గారు, తదితరులు పాల్గొన్నారు.. టీ పి సి సి ప్రెసిడెంట్ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్న మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు...మహిళా మహా సభలో చర్చించి తీర్మానించవలసిన ముఖ్య అంశాలు: 1. మహిళా రిజర్వేషన్ అమలు: ప్రస్తుతం ఉన్న 542 లోక్సభ స్థానాల్లో 33 శాతం మహిళలకు యథావిధిగా కేటాయించి, మహిళా రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మహిళలకు రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామన్న హామీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. పేరిట ఓటర్ల తొలగింపు కుట్రపై హెచ్చరిక: ఇతర రాష్ట్రాల్లో పేరిట తమకు అనుకూలంగా ఓటర్లను తొలగించే కుట్రను తెలంగాణలో కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తే మహిళా కాంగ్రెస్ తరఫున ప్రజలను చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం. 3. పెరిగిన ఇంధన ధరలపై పోరాటం: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల జీవించే హక్కును కబళిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తొలగించే దిశగా వారికి అండగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. 4. మోడీ ప్రభుత్వ వైఫల్యంపై విమర్శ: దేశాన్ని నడపలేని మోడీ ప్రభుత్వం పొదుపు పేరిట ప్రజలను తీవ్ర దారిద్ర్యంలోకి నెట్టి చేతులు దులుపుకుంటోంది. ఇలాంటి చేతకాని ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఉద్యమాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మరింత క్రియాశీలకంగా ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేస్తున్నాం. 5. స్వదేశీ ముద్దుపై మోడీ ద్వంద్వ వైఖరి: "విదేశీ వస్తువులు వద్దు, స్వదేశీ ముద్దు" అని నినదించే మోడీ తన రోజువారీ జీవితంలో వాడే కళ్ళద్దాలు, పెన్ను, బట్టలు, కార్లు, చివరికి తిండి వరకు విదేశీ వస్తువులేనని ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకత్వం ఆధ్వర్యంలో, రాష్ట్ర మరియు కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంది. ఇప్పటి వరకు తనను వెన్నుతట్టి నడిపించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి, రాష్ట్ర పార్టీ నాయకులకు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551